# విరసం యాభై ఏళ్ల సందర్భంలో

# 27వ మహాసభలు

## 11, 12 జనవరి 2020, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాదు

సృజనాత్మక ధిక్కారం — యాభై వసంతాల వర్గపోరాటాల రచన

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం దేశాన్ని చుట్టేస్తోంది. అల్లకల్లోలం చేస్తోంది. గాలి పొరాడకుండా చీకటి కొట్టులా మార్చేస్తోంది. కశ్మీర్‌ను బందీఖానాలోకి తోసేసింది. బాబ్రీ మసీదు– రామజన్మభూమి వివాదంలో అత్యున్నత న్యాయస్థానం హిందుత్వ తీర్పును ప్రకటించింది. రాజ్యాంగ వ్యతిరేకంగా పౌరసత్వ సవరణ బిల్లును మూక బలంతో తీసుకొచ్చింది. చీకటి న్యాయానికి ఉరితాళ్లను పేనుతోంది. అన్ని సమస్యలకు, పోరాటాలకు, ధిక్కారాలకు హింసాత్మక సమాధానాలు చూపిస్తోంది. మూకుమ్మడి ఎన్‌కౌంటర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జేజేలు పలుకుతున్నాయి. నాలుగు వైపుల నుంచి ఫాసిజం చుట్టుముడుతున్న వేళ విరసం యాభై ఏళ్ల సభలు జరుగుతున్నాయి. ఉత్పత్తి కులాలు, ముస్లింలు, ఆదివాసులు, మహిళలు నెత్తురోడుతున్న సందర్భం ఇది. పశ్చిమ కనుమల నుంచి దండకారణ్యం, ఆంధ్రా ఒడిషా సరిహద్దు ప్రాంతాల దాకా లక్షల సైన్యం విప్లవోద్యమ నిర్మూలనకు తలపడుతున్న యుద్ధ సన్నివేశంలో ఈ సభలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా కన్నీళ్లు, ధ్వంసమైపోతున్న మానవ దేహాలు, కలుషితమవుతున్న సాంస్కృతిక విలువలతో చీకటి ఆవరిస్తున్న సన్నివేశంలో ఈ సభలకు తెలుగు సాహిత్యలోకం సిద్ధమవుతోంది. సారాంశంలో మావోయిస్టు రహిత, ముస్లిం రహిత అఖండ భారత్ కోసం బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం బరితెగించిన సంక్షోభ సందర్భంలో విరసం తన యాభై వసంతాల మహాసభలు జరుపుకోబోతోంది.

అందుకే ఇది వసంతాలు పూచే కాలమా? కవులు గొంతెత్తి స్వేచ్ఛాగానం చేసే దేశమా? విరసం చరిత్రలో కూడా యాభై వసంతాలతో పాటు యాభై శిశిరాలు కూడా ఉన్నాయి. ప్రతి వసంతమూ మానవులు పరిమళించే తీరం వైపు సాగిపోయిందే. ప్రతి సంక్షోభమూ రేపటి మీద పైచేయి

యాభై వసంతాల సృజనాత్మక ధిక్కారం 1970 - 2020

**11 జనవరి శనివారం**

**నక్సల్బరీ శ్రీకాకుళ అమరుల ప్రాంగణం**

ఉ. 11 గంటలకు **పతాకావిష్కరణ**

విరసం అమరుల హాలు

11.30 **ప్రారంభ సమావేశం**

**కా. పాణిగ్రాహి వేదిక**

అధ్యక్షత: **గీతాంజలి**

ప్రారంభోపన్యాసం:

**కంచన్ కుమార్**

(విప్లవరచయిత, అనువాదకుడు –పశ్చిమ బెంగాల్)

**12.15 నుంచి ఆహ్వానోపన్యాసాలు:**

**యాకూబ్, ఖాదర్‌మొహియుద్దీన్**

1.15 నుంచి కీనోట్ పేపర్

'సృజనాత్మక ధిక్కారం'

అధ్యక్షత: **వి. చెంచయ్య**

వక్త: **పాణి**

**కొత్త కమిటీ పరిచయం**

**2.00 భోజన విరామం**

**3.00 పుస్తకావిష్కరణలు**

నిర్వహణ: **బాసిత్**

4.00 గంటలకు

అంశం: **ఫాసిస్టు వ్యక్తీకరణలు - భిన్న సమూహాల సృజనాత్మక ధిక్కారం**

**వక్తలు:**

**రించిన్,** మహిళా హక్కుల కార్యకర్త, కథా రచయిత–భోపాల్

**కెకెఎస్ దాస్,** దళిత కవి, రచయిత–కేరళ

**హేమంత్ దళపతి,** ఆదివాసీ కవి, రచయిత–ఒడిషా

**రఘు కర్నాడ్,** రచయిత, ది వైర్ సంపాదకవర్గ సభ్యుడు–కర్నాటక

**నగరగిరి రమేష్,** రచయిత, సాంస్కృతిక కార్యకర్త–కర్నాటక

**లాల్ లాంతర్–బెంగాల్ కళాబృందం సాంస్కృతిక కార్యక్రమాలు**

**అధ్యక్షత: సిఎస్ఆర్ ప్రసాద్**

**సాయంకాలం 6 గంటలకు**

**కవిసభ**

**మఖ్దూం మొహియుద్దిన్ వేదిక**

నిర్వహణ: **కెక్యూబ్ వర్మ, ఉదయమిత్ర**

**మెర్సీమార్గరెట్, సిద్ధార్థ కట్టా, పసునూరి రవీందర్, వెంకట కృష్ణ, విల్సన్ సుధాకర్, పరిమళ్, అరవింద్, ఎండ్లూరి మానస, కాసుల లింగారెడ్డి, విమల, ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్, కుప్పిలి పద్మ, పొన్నాల బాలయ్య, సూర్యచంద్ర, శాకమూరి రవి, వేముగంటి మురళీకృష్ణ**

**7.30 నుంచి 9.00 దాకా**

**సాంస్కృతిక కార్యక్రమాలు**

**ప్రజాకళామండలి, విరసం బృందం**

నిర్వహణ: **వడ్డెబోయిన శ్రీనివాస్**



కోసం సాచినదే. శిశిర వసంతాల కలనేతలోంచే మానవ జాతి సుందర భవితవ్యం కోసం విరసం తన కాల్పనికశక్తినంతా ధారపోస్తున్నది. విరసం ఏర్పడ్డాక అర్నెల్లకల్లా విప్లవ రచయితల అరెస్టులు, పుస్తక నిషేధాలు మొదలయ్యాయి. ఇప్పటి దాకా మూడు తరాల విరసంలో కనీసం ఒక్క అక్రమ కేసైనా మోయని, ఒక్కసారైనా ఖైదు కాని సభ్యులు లేకపోవచ్చు. రచన కోసం, విశ్వాసం కోసం చిత్రహింసలు అనుభవించిన సభ్యులు ఎందరో. ఏండ్ల తరబడి జైలు జీవితం గడిపిన వారెందరో. ఈ యాభై ఏళ్ల సందర్భంలో కూడా వ్యవస్థాపక సభ్యుడు వరవరరావు, సీనియర్ సభ్యుడు జిఎన్ సాయిబాబ, కార్యవర్గ సభ్యుడు జగన్ దీర్ఘకాలంగా జైల్లో ఉంటున్నారు. కార్యవర్గ సభ్యుడు కాసిం మీద ఏడు కుట్ర కేసులు ఉన్నాయి. ఎందరో విరసం సభ్యుల మీద ఇలాంటి కేసులు ఉన్నాయి. ప్రతి సృజన స్వరం మీద కత్తి వేలాడుతూనే ఉన్నది. అయినా ధిక్కారమే తన నైజమని విరసం చాటి చెప్తోంది. రచన కోసం, ఆలోచన కోసం, అంతిమంగా ఈ దేశ ప్రజల విముక్తి కోసం ఎడతెగని రాపిడిని యాభై ఏళ్లుగా అనుభవిస్తున్నది. విరసంలోని ఈ శక్తి అంతా అట్టడుగు ప్రజల వర్గపోరాటాలలో ఉన్నది. సాంఘిక స్వేచ్ఛా ఉద్యమాలలో ఉన్నది. అందుకే తరతరాల ఈ నేల బిడ్డల ధిక్కారానికి తనను తాను వారసురాలిగా విరసం మొదట్లోనే ప్రకటించుకున్నది. నిర్బంధాలు, అణచివేతలు, ఆటుపోట్ల మధ్య విస్తారమైన అనుభవాలను గడించింది. భారతీయ సాహిత్య చరిత్రలో ఇలాంటి రచయితల సంఘంగా తానే ఒక ఉదాహరణగా నిలబడింది. అక్షరం కోసం అణచివేతను ఎదుర్కొంటున్నది.

ఇవాళ దేశవ్యాప్తంగా ప్రగతిశీల బుద్ధిజీవులు, రచయితలు ఇలాంటి హింసను అనుభవిస్తున్నారు. ఎందరో ఆలోచనాపరులను ఫాసిజం బలి తీసుకున్నది. దేశవ్యాప్తంగా అపూర్వమైన మేధావులను ఫాసిస్టు రాజ్యం ఖైదు చేస్తున్నది. వాళ్ల కంఠస్వరానికి, కలం పదునుకు భయపడిపోతున్నది. ఇక అసంఖ్యాక ఆదివాసులు, ముస్లింలు, దళితులు వేల సంఖ్యలో జైళ్లలో ఉన్నారు. 'ప్రశాంత' పాలన కోసం ఫాసిజం మరిన్ని అప్రజాస్వామిక చట్టాలను తీసుకొస్తోంది. బ్రాహ్మణీయ పార్లమెంటరీ విధానం ద్వారానే ఫాసిజం పెచ్చరిల్లుతున్నది.

సమాజాన్ని భయానికీ, అభద్రతకు, నిరాశకూ లోనుచేయడమే ఫాసిజం లక్షణం. ఇక మనమేమీ చేయలేమనే నిస్సహాయతను పోరాటశక్తులపై పులమడమే ఫాసిజం. సమాజమంతా మౌనంలోకి జారిపోవడమే ఫాసిజానికి కావాలి. ఇదీ ఇవ్వాల్టి కవి సమయం. హృదయాన్ని సాచి మానవ ప్రేమను ప్రకటించదల్చుకున్నావా? జైలుపాలు కావాల్సి వస్తుందని ఫాసిజం హెచ్చరిస్తున్న సాహిత్య సందర్భం. ఈ విపత్కర పరిస్థితిలో కూడా విరసం తన అచంచలమైన నిర్భయ

ప్రకటన చేయడానికే ఈ సభలు నిర్వహిస్తోంది. ఫాసిజం ఓడిపోతుందని, ప్రజలు జయిస్తారని, భవిష్యత్తు కార్మికవర్గానిదేనని చెప్పడానికి ఈ సభలు జరుపుతోంది. చరిత్రలో ఫాసిజం ముసిరిన వేళ సాహసోపేతంగా జీవించి, మరణించిన రచయితలు, కళాకారులు తనకు ఆదర్శం. రాజ్యం నిరంకుశంగా మారినా, సామాజిక హింస పెచ్చరిల్లినా, ప్రగతిశీల మార్పులు సంక్షోభంలో పడినా విప్లవ రచయితలకు కల చెదిరిపోదు. గుండె చెమ్మగిల్లవచ్చుగాని విషాదాన్ని ఆలింగనం చేసుకోరు. నిస్పృహ గీతాలను ఆలపించరు. ఇది మొండి ధైర్యం కాదు, చారిత్రక పరిణామాల మీద తార్కిక అంచనా. ఈ కల్లోలాన్ని రద్దు చేసే శాస్త్రీయ ఆచరణకు సిద్ధం కాగలమనే విమర్శనాత్మక వైఖరి.

చరిత్ర పొడవునా ఎన్నో భావజాల యుద్ధాలు జరిగాయి. ఇప్పుడది తీవ్రస్థాయికి చేరుకుంది. రాజ్యమే మత భావజాలానికి అధికార ప్రతినిధి అయింది. పైకి ఇది ఎట్లా కనిపించినా దేశంలోని ఆర్థిక సంక్షోభమే ఈ ఫాసిజానికి మూలం. ఆస్తి సంబంధాల సంఘర్షణలో దోపిడీ వర్గ ప్రయోజనాల కోసం ఇదంతా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిణామాల్లో భాగంగా మన దేశంలో ఫాసిజం వచ్చింది. ఇది యావత్ సమాజాన్నే భౌతిక, భావజాల యుద్ధాల మధ్యలోకి తీసికెళ్లింది. విరసం నక్సల్బరీ శిశువుగా ఈ పరిణామాలను మొదటి నుంచి అర్థం చేసుకొని విశ్లేషిస్తోంది. మతాన్ని మతవర్గ తత్వంగా చూడాలని, మన దేశంలో ఫాసిజాన్ని బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజంగా చూడాలని చాలా కాలం కిందే సూత్రీకరించింది. సనాతన సంప్రదాయాన్ని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, రివిజనిజాన్ని తిరస్కరిస్తూ ముందుకు వచ్చిన నక్సల్బరీ పంథాను సామాజిక పీడనలన్నిటికీ, ఫాసిస్టు అణచివేత రూపాలన్నిటికీ వ్యతిరేకంగా సాహిత్య సాంస్కృతిక మేధో రంగాల్లోకి తీర్చిదిద్దుతోంది. ఈ క్రమంలో శ్రామిక ప్రజల సాయుధ పోరాటానికి సృజనాత్మక వ్యక్తీకరణ అయింది. అట్టడుగు కులాల, శ్రామికుల నిర్దిష్ట జీవితాన్ని సాహిత్య ఇతివృత్తం చేసింది. ప్రజల పలుకుబళ్లను, మాండలికాలను సమున్నతంగా ఎత్తిపట్టింది. జానపద, మౌఖిక కళారూపాలకు, దేశీయ సంప్రదాయాలకు ఎనలేని ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సాహిత్య విమర్శను తత్వశాస్త్రం, చారిత్రక భౌతికవాదం, రాజకీయార్థిక శాస్త్రం, చరిత్ర తదితర సామాజిక శాస్త్రాల పునాది మీద శక్తివంతం చేసింది. విప్లవానికి ఉండే బహుముఖీన కళాత్మకతనంతా తన రచన, ఆలోచన, ఆచరణల ద్వారా ప్రపంచానికి చాటి చెప్తున్నది.

తన లక్ష్య ప్రకటనకు, దృక్పథానికి కట్టుబడి ఐదు దశాబ్దాల తెలుగు సమాజ చరిత్రలో విరసం భాగమైంది. విప్లవ సాహిత్య సంస్థగా ఇదొక అరుదైన సందర్భం. అన్ని రకాల ప్రజా పోరాటాలను, ధిక్కారాలను తనలో సంలీనం చేసుకొని సమకాలీన ప్రజా ఆకాంక్షలకు

**12 జనవరి, ఆదివారం**

ఉదయం 10 గంటలకు **పుస్తకావిష్కరణలు**

నిర్వహణ: **చంద్రయ్య**

**11.00 గంటలకు**

అంశం: **ఫాసిస్టు సందర్భంలో రచన**

**వక్తలు:**

**పిసి రాములు, సంగిశెట్టి శ్రీనివాస్**(సింగిడి), **కె. శ్రీనివాస్, తైదల అంజయ్య** (మరసం), **జయధీర్ తిరుమలరావు** (తెరవే), **కె.శివారెడ్డి, భూపతి వెంకటేశ్వర్లు** (తెలంగాణ సాహితి) **అమ్మంగి వేణుగోపాల్, శిఖామణి, కొండేపూడి నిర్మల, కెఎన్ మల్లీశ్వరి** (ప్రరవే), **గుంటూరు లక్ష్మీనర్సయ్య, వేంపల్లి షరీఫ్, నాళేశ్వరం శంకరం** (తెరసం)

**అధ్యక్షత : ఉజ్వల్**

**1.00 గంటలకు**

అంశం:
**యాభై వసంతాల విప్లవ సాహిత్యోద్యమం**

వక్త: **సి. కాశీం**

అధ్యక్షత: **రివేరా**

**2.00 గంటలకు**

**భోజన విరామం**

**3.00 గంటలకు**

అంశం: **దేశవ్యాప్తంగా ఫాసిస్టు రాజ్యహింస-రచయితలు**



**వక్తలు:**

**కృపాకర్ మాదిగ, సూరేపల్లి సుజాత, దేవీప్రియ, వాసిరెడ్డి నవీన్, ఎన్ వేణుగోపాల్, చూపు కాత్యాయని, సజయ, కోయి కోటేశ్వరరావు, డానీ, జూకంటి జగన్నాథం, రాపోలు సుదర్శన్** (అరసం), **అరుణ** (జనసాహితి), **వూకె రామకృష్ణ** (ఆదివాసీ రచయితల సంఘం), **నల్లెల రాజయ్య** (వరంగల్ రచయితల సంఘం), **సి. రామ్మోహన్** (పాలమూరు అధ్యయన వేదిక), **వర్ఘుల శివకుమార్** (తెలంగాణచైతన్య సాహితి)

**అధ్యక్షత : అల్లం రాజయ్య**

**5.00 గంటలకు**

అంశం: **పీడిత అస్తిత్వాల ధిక్కారం-విరసం**

వక్త: **పి. వరలక్ష్మి**

అధ్యక్షత: **క్రాంతి**

**సా. 5.30 నుంచి**

**సాంస్కృతిక కార్యక్రమాలు**

**రెండు తెలుగు రాష్ట్రాల్లోని కళా సంస్థలు**

నిర్వహణ: **నాగేశ్వర్**

**6.30 నుంచి రాత్రి 9.00 దాకా**

## బహిరంగ సభ

**తెలంగాణ, దండకారణ్య అమరుల వేదిక**

అధ్యక్షత: **కొత్త అధ్యక్షులు**

**వక్తలు:**

**హరగోపాల్, రత్నమాల, నల్లూరి రుక్మిణి, జి. కళ్యాణరావు, కొత్త కార్యదర్శి**

సృజనాత్మక వేదికగా నిలబడింది. నూతన ఆలోచనలకు అవసరమైన ప్రజాస్వామిక భూమికను ఏర్పరిచింది. దీని వల్ల తెలుగు సాహిత్యంలో అనేక ధిక్కార స్వరాలు వెల్లువెత్తడానికి విరసం కూడా కారణమైంది. తరతరాల సాంఘిక విముక్తి ఆకాంక్షలు, ఉద్యమాలు వర్గపోరాట ప్రేరణ వల్ల బలోపేతం అయ్యాయి. వ్యవస్థ మార్పుతో పాటు పితృస్వామ్యం, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన చైతన్యాలు తెలుగు సాహిత్య రంగాన్ని ప్రజాస్వామికీకరించాయి. ఆధిపత్య శక్తులకు, భావజాలానికి వ్యతిరేకంగా సమానత్వం ఒక ప్రధాన విలువగా స్థిరపడింది. వర్గపోరాటం కళా సాహిత్యాలతో పాటు ఉపరితల జీవన రంగాలన్నిటినీ కుదిపివేస్తుందనడానికి తానే ఒక సజీవ చారిత్రక సాక్ష్యం.

ఈ విజయాలన్నీ విప్లవ సాహిత్య సాంస్కృతికోద్యమం ఒక్కటే సాధించలేదు. ధిక్కారం, రాజ్య వ్యతిరేకత గీటురాయిగా గల సోదర సాహిత్య కళా సంస్థలు, అద్భుతమైన సృజనకారుల అండదండలతోనే ఇవన్నీ చేయగలిగింది. ఉమ్మడి కృషి వల్లనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. అన్ని సంక్షోభాల్లో అండగా నిలిచే మూడు తరాల మిత్రులు విరసానికి అసంఖ్యాకంగా ఉన్నారు. స్నేహపూర్వక విమర్శలతో కొత్త వెలుగును అందించిన సన్నిహితులు ఎందరో ఉన్నారు. తమ రక్తతర్పణతో వర్గపోరాటాలను పదునెక్కిస్తున్న ప్రజలు అందించే ఉత్తేజం లేకుండా, దిశా నిర్దేశం లేకుండా విరసం ఏ పనీ చేయగలిగేది కాదు. ఆ ప్రజలతో నడుస్తూ కలిసి రచించడమే విరసం బలం.

యాభై ఏళ్ల పోరాటంలోని సంక్షోభాలను, సవాళ్లను, చీకటి వెలుగులను, విజయ దరహాసాలను, కన్నీటి చారికలను, చీకటి జైలు అనుభవాలను విరసం ఈ యాభై ఏళ్ల సందర్భంలో తరచి చూసుకుంటోంది. సమీక్షించుకుంటోంది. మార్క్సిజంలోని విమర్శనాత్మకతే విరసం చైతన్యం. చరిత్రపట్ల అంతులేని తార్కిక విశ్వాసంతో పాటు వినయం, వినడం, నేర్చుకోవడం, తనలోకి తాను తొంగి చూసుకోవడం, పున:సంఘటితం కావడం విరసం జీవధాతువు. దీని వల్లే చారిత్రక శక్తుల సంఘర్షణలోంచి పుట్టిన విరసం తానే సాహిత్యరంగంలో చరిత్ర కాగలిగింది. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా వర్గపోరాట శక్తులు, పీడిత అస్తిత్వ పోరాట శక్తుల ఐక్యత దిశగా ఈ సభలు నిర్వహిస్తున్నాం. అందరూ రండి. విజయవంతం చేయండి.

# విప్లవ రచయితల సంఘం

www.virasam.org